తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
బుధవారం
15 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :

## బాబాసాహెబ్ ఆశయ సాధనే
# లక్ష్యం కావాలి



### రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
### కల్లూరు లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**కల్లూరు ఏప్రియల్ 14 (జనంసాక్షి)**
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. భారతదేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన సామాజికవేత్త భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కల్లూరులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కల్లూరు పట్టణ మెయిన్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార ప్రచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్ ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి,మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్, జిల్లాఆర్యవైశ్య సంగం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రసంగించారు. సమాజంలోనీ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం బి ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక అంశాలకు చోటు కల్పించారని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే నేడు అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శ్రీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, , ఉబ్బన రాంబాబు, ఖమ్మం పాటి రాధా, దాసరి సుధారాణి, గుండ్ల పుల్లారావు,యాస నాగమణి శ్రీకాంత్, రిటైర్డ్ ఆర్ సి ఓ మేకతోటి పుల్లయ్య, బొల్లం రామారావు, దళిత సంఘాల నాయకులు, పుర ప్రముఖులు ,కొండూరి కిరణ్ కుమార్ , మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గోపాలస్వామి, కాంతారావు, బొల్లం శంకర్, ప్రసాద్ , బాబురావు,పరిగడుపు రాము, కే పుల్లారావు, ఖమ్మం పాటి వీరస్వామి,స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





### ఓయూ విద్యార్థుల రన్ ఫర్ విన్ కార్యక్రమం
## మన ఆరోగ్యం మన బాధ్యత

**వలిగొండ, ఏప్రిల్ 14 (జనంసాక్షి)**
మండల కేంద్రంలో అంబేద్కర్ 135 వ జయంతి జయంతిని పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని అంబేద్కర్ విగ్రహం నుండి మూడు కిలోమీటర్లు 5 కిలోమీటర్లు పరుగును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వలిగొండ మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐ యుగేందర్ గౌడ్ మండల ఎమ్మార్వో దశరథ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఊపి పరుగున ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతినిత్యం వివిధ కార్యక్రమాల గురించి ఎంతో సమయాన్ని కేటాయిస్తాము కానీ మన ఆరోగ్యం కోసం రోజు ఒక 20 నిమిషాలైనా మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకున్న వాళ్ళం అవుతాం.ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రోజు వ్యాయామం చేయాలని వ్యాయామం చేసే ఆరోగ్యం బాగుంటుందని ఆరోగ్యమే మహాభాగ్యం అని ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఈరోజు వలిగొండ మండలంలో రన్ ను ప్రారంభించిన ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు డాక్టర్ కట్ట శేఖర్ , దుబ్బ కిషన్ ఇంటెలిజెన్సీ సీఐ, కొంపెల్లి మల్లేష్ గౌడ్,అడ్వకేట్ వంగాల వెంకన్న గౌడ్, బలరా బిక్షం, డాక్టర్ దంతూరి నరసింహ గౌడ్, డాక్టర్ జూకంటి వెంకటేష్, మొహమ్మద్ సలీం పాషా, రాస వెంకటేష్ ముదిరాజ్, కొంపల్లి కాటంరాజు గౌడ్, కొంపెల్లి విజయ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతుల ధర్నా

**వైరా జనంసాక్షి :**
ఏప్రిల్ 14న గొల్లపూడి గ్రామంలో జగ్గయ్యపేట జాతీయ రహదారిపై మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, అష్టగుర్తి, గొల్లనపాడు, పాలడుగు, రెబ్బవరం, గొల్లపూడి గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు లేక రైతులు పంట అమ్మకాలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ఎకరాకు 26 క్వింటాల పరిమితి నిబంధన రద్దు చేయాలని, కొనుగోలు కేంద్రాలు లేక దళారులకు తక్కువ ధరలకు మొక్కజొన్న విక్రయించాల్సి వస్తోందని



అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి వైరాల మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాట చేయాలని అన్నారు. ఈ రాస్తారోకో కారణంగా సుమారు 2 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. తహసిల్దార్‌తో ఫోన్‌లో అఖిలపక్ష నాయకులు చర్చలు జరిపి రెండు మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వటంతో రైతులు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు రైతులు పాల్గొన్నారు.



## దైవచింతనతో మానసిక ప్రశాంతత

**చింతపల్లి, ఏప్రిల్ 14(జనం సాక్షి)**
దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనవాత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం మోదుగుల మల్లేపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ కుర్మాచల సీతారామచంద్రస్వామి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించి ఇంటి యజమానికి శు భాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముద్దం మల్లేష్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, ఎరుకల వెంకటయ్య గౌడ్, ముచ్చర్ల యాదగిరి,పవన్ కుమార్, యాదిగౌడ్, దాసరి శ్రీనివాస్, కాయితి జితేందర్ రెడ్డి, నల్లవెల్లి సదానందం, తదితరులు పాల్గొన్నారు....

# రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ సేవలు దేశానికి అపూర్వం

- పోచంపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు
- సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలి
- మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 14 (జనంసాక్షి):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా దేశానికి అపూర్వమైన సేవలు అందించారని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, కమిషనర్ అంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ పరిరక్షణలో ఆయన చేసిన సేవలను నేతలు కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన చూపిన మార్గం ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్, వార్డ్ కౌన్సిలర్లు శ్రీరామ్ మంజుల లింగస్వామి, కొండమడుగు ఎల్లస్వామి, రావుల జంగయ్య, పెద్దల చక్రపాణి, బాత్క లింగస్వామి, కర్నాటి వరలక్ష్మి నరసింహ, రాపోలు కావ్య వేణు, దేవరాయ కుమార్, జింకల లావణ్య యాదగిరి,




కుడికాల అఖిల బలరాం, సూరేపల్లి రాధిక రమేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎయిమ్స్ వైద్య కళాశాలలో అంబేద్కర్ జయంతి

**బీబీనగర్ (జనం సాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో గల ఎయిమ్స్ వైద్య కళాశాలలోని అకడమిక్ బ్లాక్‌లోని లెక్చర్ హాల్-1లో బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ డైరెక్టర్ అమితా అగర్వాల్ , అధ్యాపకులు, రెసిడెంట్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మరియు విద్యార్థులు కలిసిడాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .డాక్టర్ వి.మహేష్ బాబు స్వాగత ప్రసంగం ద్వారా సమకాలీన సమాజంలో అంబేద్కర్ ఆశయాల చిరస్థాయి ఔచిత్యాన్ని ఎత్తిచూపారు. అతని జీవితం మరియు వారసత్వంపై విభిన్న దృక్కోణాలను అందించే నేపథ్య చర్చల శ్రేణి ఈవెంట్ యొక్క ప్రధాన భాగాన్ని ఏర్పరుస్తుంది. శ్రీమతి సహానా పాల్ "చరిత్రాత్మక గొప్పతనానికి వినయపూర్వకమైన ప్రారంభం" అనే అంశంపై ప్రసంగించారు, డాక్టర్ అంబేద్కర్ యొక్క స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని ట్రేస్ చేస్తూ, డాక్టర్ ం. ా. సుభాత్ర మహిళల హక్కులకు తన మార్గదర్శక సహకారాన్ని నొక్కి చెప్పారు. డా. శక్తివడివేల్ సాధికారతలో విద్య యొక్క పరివర్తన పాత్రపై విశదీకరించారు. పావని అంబేద్కర్ జీవితం నుండి పాఠాలను గీయడం ద్వారా కార్మిక గౌరవం యొక్క సూత్రాన్ని ప్రతిబింబించారు.సమావేశాన్ని ఉద్దేశించి, ప్రొఫెసర్ రాహుల్ నారంగ్, డీన్ (పరిశోధన), మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ప్రొఫెసర్ అమిత అగర్వాల్, సమానత్వం, న్యాయం మరియు సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ విలువలను ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ రంగంలో నిలబెట్టడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆరోగ్య సంరక్షణ నిపుణులు సమాజానికి తమ సేవలో ఈ సూత్రాలను రూపొందించాలని వారు పిలుపునిచ్చారు.



అంబేద్కర్ జయంతి సందర్భంగా అంగడిపేట గ్రామ పంచాయతీ కార్యాలయం యందు..

## అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కరాటే చిన్నారులు



**తుంగతుర్తి ఏప్రిల్ 14 (జనంసాక్షి)** తుంగతుర్తి మండల కేంద్రంలో మంగళవారం అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్నీ పురస్కరించుకొని సుమన్ షోటో ఖాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుపై జాతీయ జెండా డ్రమ్స్ తో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ యొక్క ఆశయాలను సాధిస్తామంటూ నినాదాలు చేశారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా కరాటే మాస్టర్ బొంకూరి అరుణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ సాధించిన గొప్పతనాన్ని వివరించారు, యువత దారి తప్పిపోకుండా కరాటే శిక్షణ ద్వారా ఆత్మ రక్షణతో పాటు క్రమశిక్షణ క్రమశిక్షణతో యువత మెలుగుతూ ఆ డ్రగ్స్ కు బానిస కాకుండా జీవితంలో ముందుకు సాగాలన్నారు యువత అంబేద్కర్ ఆశయాలను సాధించాలని కోరారు



అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పి.ఏ.పల్లి మండల కేంద్రంలో..

# తుంగతుర్తి లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**తుంగతుర్తి ఏప్రిల్ 14 (జనంసాక్షి)** భారత రాజ్యాంగ నిర్మాత భారత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు తుంగతుర్తి మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని గొట్టిపర్తి, వెంపటితోపాటు అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు, ఈ మేరకు వివిధ రాజకీయ పార్టీలు ,ప్రజా సంఘాలు, విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలు, ఆయన సేవలను పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన అతి కొద్ది మందిలో అంబేద్కర్ ఒకరిని అన్నారు, అంతేకాక భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాసాధన దేశంగా నిలబెట్టిన గొప్ప దార్శనిక నాయకుడు అంబేద్కర్ అని అన్నారు, దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించడంతోపాటు మహిళా సాధికారతకు, కార్మికుల హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన సేవ మరువలేమని అన్నారు, ఆయన రచించిన రాజ్యాగం లోని ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు, అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని సమానత్వం న్యాయం కోసం ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని అన్నారు, సమాజంలో ప్రతి ఒక్కరు ఐక్యత, సౌభ్రాతృత్వం, పెంపొందించేందుకు అంబేద్కర్ చూపిన దారిలో నడవాలని అన్నారు ఈ సందర్భంగా గొట్టిపర్తి, వెంపటి గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు తాటికొండ సీతయ్య జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, తడకమళ్ళ రవికుమార్, గోపగానీ శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘం నాయకులు మల్లెపాక రవీందర్, గ్రామ సర్పంచులు మల్లెపాక సాయిబాబా, కోరి కొప్పుల నరేష్ గౌడ్, చిలుకల మంజుల వెంకన్న, కుంచాల శ్రీనివాస్ రెడ్డి, దుప్పట్ల ఎల్లయ్య, కొండగడుపుల ఎల్లయ్య, మాజీ బీసీ కమిషన్ సభ్యులు కోతి కిషోర్ గౌడ్ తుంగతుర్తి సీఐ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్ , తో పాటు వివిధ గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శుల తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు



అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం యందు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో...



అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యందు సీఈఓ మద్దిమడుగు ప్రభాకర్ ఆధ్వర్యంలో..

# తాజ్‌పూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## రాజ్యాంగ మహనీయుడికి గ్రామస్తుల ఘన నివాళులు





**భువనగిరి, ఏప్రిల్ 14 (జనం సాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా తాజ్‌పూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ చంద్రబాబు, ఎస్‌హెచ్ఓ అనిల్ కుమార్ హాజరై అంబేద్కర్ సేవలను కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం, దళిత?బహుజన వర్గాల స్వేచ్ఛ కోసం ఆయన రచించిన భారత రాజ్యాంగం గొప్పదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గదర్శకాలని, వాటి సాధనలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డా. ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బి. నరేందర్, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మి బాల్‌రాజ్, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్ తదితరులు, మాజీ సర్పంచ్‌లు, వివిధ కుల సంఘాల నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అగ్నిమాపక వారోత్సవాలు

**హాలియా, జనం సాక్షి ఏప్రిల్ 14:**
దేశవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుంచి 20 వరకు జరుగనున్న 'జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవాలు' (ఔజీబితినీనిజీశ్రీ ఈతితీవ ాావతీలతిఇవ చివవని) నిర్వహిస్తున్నట్టు అగ్నిమాపక అధికారి ఎస్ వెంకటేశ్వర్లు తెలిపారు ఈ సందర్భంగా హాలియా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద అవగాహన గోడపత్రికను మున్సిపల్ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది సంయుక్తంగా విడుదల చేశారు. 1944 ఏప్రిల్ 14న ముంబై ఓడరేవులో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన అమర అగ్నిమాపక వీరులకు నివాళులర్పించేందుకే ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ వారం పట్టణంలోని ప్రధాన కూడళ్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, వాణిజ్య సంస్థల్లో అగ్నిప్రమాద నివారణపై ప్రదర్శనలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. జాగ్రత్తలు: వేసవి సీజన్‌లో గృహాల్లో గ్యాస్ లీకేజీలు, షార్ట్ సర్క్యూట్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ప్రమాదం జరిగితే వెంటనే 101కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి అగ్నిమాపక సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .



# న్యూమిలీనియం హైస్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్యాపేట(జనంసాక్షి):**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోని ఆ దిశగా కృషి చేయాలని 35వ వార్డు కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కరుణాకర్,న్యూమిలీనియం హైస్కూల్ కరస్పాండెంట్ బాల్త ధనలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని చర్చ్ కాంపౌండ్ రోడ్డులో గల న్యూ మిలీనియం హైస్కూల్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రాత్రి గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా విద్యార్థులు శ్రమించాలన్నారు. సమయాన్ని వృథా చేయకుండా సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి పెట్టినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతామని అన్నారు. గ్రాడ్యుకేషన్ డే వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బాలసుందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాబాసాహెబ్ ఆశయ సాధన లక్ష్యం కావాలి..

**మద్దిరాల ఏప్రిల్ 14( జనంసాక్షి)**
మద్దిరాల మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ డిసిసి అధ్యక్షులు, రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చేటు వెంకన్న యాదవ్ మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. గోరెంట్ల గ్రామంలో ఆదర్శ యూత్ తరపున నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు గ్రామ సర్పంచ్ అంగిరేకుల రామ్మూర్తి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ వీరన్న, కోడి కుమార్ యాదవ్, తలపెల్లి సురేష్, సంఘని సాగర్, జట్టంగి మల్లేష్ యాదవ్, తలపెల్లి మల్లేష్, శివ, బత్తుల పెద్ద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
విద్యుత్ ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని టీవీఏఈ జేఏసీ ఆర్టిజన్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, డివిజన్ మహిళా విభాగం అధ్యక్షురాలు దీప్తి, సూర్యాపేట డివిజన్ చైర్మన్ గణేష్ బాబు అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ విద్యుత్ సర్కిల్ కార్యాలయం వద్ద విద్యుత్ ఆర్టిజన్, అన్ మ్యాన్డ్ పీస్ రేటు, ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ ఆర్టిజన్లు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఆర్టిజన్లను విద్యార్హత లను బట్టి కన్వర్షన్ చేయాలని కోరారు. ఒకే సంస్థలో ఒకే రూలు అమలు చేయాలని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఇబ్బందులు పడుతున్నామన్నారు. విద్యుత్ ఆర్టిజన్‌లు, బిల్ కలెక్టర్లు అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నామని, వారికి స్టాండింగ్ ఆర్డర్స్ రద్దు చేయాలని, విద్యార్హతలు బట్టి కన్వర్షన్ చేయాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టివిఏఈ జేఏసీ నాయకులు యాకేష్ గౌడ్, ముస్తాఫా, రవీంద్ర చారి, మల్లయ్య, రహీంఖాన్, శ్రీధర్, సూర్య, నాగన్న, రామస్వామి, నరేందర్, రమణయ్య, వీరారెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు సాధించాలి

## మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్



**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
భారత రాజ్యాంగం నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు సాధించాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు కోరారు. మంగళవారం పట్టణంలోని గోవిందాపురం 8వ వార్డులో కౌన్సిలర్ కోల ఉదయభాను ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా అంబేద్కర్ కళావేదిక వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచంలోనే భారతదేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు. అణగారిన వర్గాలకు అండగా ఉన్నారని అన్నారు. అంబేద్కర్ మహనీయుని ఆశయాలు సాధించి ఆయన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. అనంతరం వారిని పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ బొల్లెద్దు ధనమ్మ, చిలకపత్తిని సౌజన్య ధనుంజయ, ఫోటు ఉపేందర్, కోటమ్మ, జ్ఞానయ్య, పాలడుగురాజు, బండి భాస్కర్, గొట్టేముక్కుల రాములు, శాంతమ్మ, రాజు, బాపనపల్లి వేణు, జీవమ్మ, వీణ, గొబ్బి రాము, ఎర్రమళ్ళ బాలకృష్ణ, మసరికట్ల క్రాంతి, వెంకటేశ్వర్లు, 25 వార్డు కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి సులువ చంద్రశేఖర్, రవి నాయక్, శీలం శ్రీను పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిద్దాం.. ప్రాణాలను కాపాడుకుందాం

## ఎస్సై వెంకన్న పిలుపు

అంబేద్కర్ సాక్షిగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేపూరులో అవగాహన కల్పించిన ఎస్సై వెంకన్న

**గుర్రంపోడు (చేపూరు), ఏప్రిల్ 14,జనం సాక్షి**
నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం చేపూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గుర్రంపోడు ఎస్సై వెంకన్న మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని, అప్పుడే రోడ్డు ప్రమాదాలను అరికట్టగలమని ఉద్ఘాటించారు. అనంతరం తహశీల్దార్ కరుణ శ్రీ మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, ప్రమాద సమయాల్లో 'గోల్డెన్ అవర్'లో బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారపాక ఈశ్వరమ్మ , నరేందర్,ఉప సర్పంచ్ ఏరుకొండ నరసింహ , వార్డు సభ్యులు సీత చిన్నబాబు , బుర్రి మహేష్, నిరసనమెట్ల మహేష్, నడ్డి శంకరయ్య, నీలకంఠం సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి లు రామస్వామి, సంధ్య, ఏఎన్ఎం పారిజాత, అన్వేష్, సాయి, హరి, కిలారి రామలింగం స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి స్ఫూర్తితో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# హైకోర్టు ఆర్డర్ ధిక్కరించి భవనం నిర్మాణం

**కనగల్లు, ఏప్రిల్ 14 (జనం సాక్షి)**
హైకోర్టు సీనియర్ న్యాయవాది జస్టిస్ విజయసేన్ రెడ్డి ధర్మసానం ఇచ్చిన స్టేటస్కో ఆర్డర్ను ధిక్కరించి మహిళా శక్తి భవన నిర్మాణా పనులకు శ్రీకారం చుట్టుతున్న పరిస్థితి రేగట్టలో ప్రస్తుతం కొనసాగుతుంది. 2008లో ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు అప్పటి అధికార యంత్రాంగం కోమటిరెడ్డి వెంకటరెడ్డి సిఫారసుల ఆదేశానుసారం ఇంటి స్థలా లను కేటాయించింది. అందులో కొంతమంది ఇంటి నిర్మాణాలు చేపట్టుకోగా మరి కొంతమంది ఆర్థిక స్తోమత లేక ఇంటి స్థలం లో ఎలాంటి నిర్మాణం చేపట్టలేదు. కానీ ఇట్టి స్థలాన్ని ప్రభుత్వ అవస రాలకు ఉపయోగించుకొనుటకుగాను అధికారులు ప్రయత్నిస్తుండ గా లబ్ధిదారులు స్థలం ఇవ్వడానికి సుముఖంగా లేకపోవడం తదుపరి న్యాయం కోసం హైకోర్టు ఆశ్రయించాల్సిన పరిస్థితి వచ్చింది ప్రస్తుతం బాధితుల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం తదుపరి వాదనల కోసం ఏప్రిల్ 26 వరకు గడువును విధించింది గడువు ముగియక ముందే ఆ స్థలంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులుమహిళా శక్తి భవనం నిర్మాణానికి మార్కింగ్ ఇచ్చారు.

# ఘనంగా టి ఎస్ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**చింతపల్లి, ఏప్రిల్ 13(జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చింతపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం వింజమూర్ క్రాస్ రోడ్డు లో ఘనంగా నిర్వహించారు. టి ఎస్ యుటిఎఫ్ ఉద్యమ పతాకం ను యుటిఎఫ్ సీనియర్ ఉపాధ్యాయులు షేక్ సులేమాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి ఎస్ యుటిఎఫ్ చింతపల్లి మండల శాఖ అధ్యక్షులు సిలువేరు నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టి ఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శులు కాశిరెడ్డి కృష్ణా రెడ్డి, కోట్లయాదగిరి మాట్లాడుతూ టి ఎస్ యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర శాఖ గా 2014 ఏప్రిల్13వ తేదీన ఆవిర్భవించి ఈరోజు 13వ సంవత్సరం లోకి అడుగిడినది అని అన్నారు. టి ఎస్ యుటిఎఫ్ బాధ్యతలు, హక్కులు రెండు నేత్రాలు గా, అధ్యయనం, అధ్యాపనసీ, సామాజిక స్పృహ లక్ష్యంగా , అవినీతి కి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తున్నది అని వారు అన్నారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కి ఉపాధ్యాయుల సంక్షేమానికి నిరంతరం పాటు పడుతుంది అన్నారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో, జిల్లా కుటుంబ సంక్షేమనిధి కమిటి సభ్యులు గనిమళ్ళ శ్రీరాములు, మండల ప్రధాన కార్యదర్శి ముసుగు ఆనంద్ బాబు, ఉపాధ్యక్షులు బుడిగపాటి వెంకటేశం, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ మండల కన్వీనర్ కొండ్రపల్లి మోహన్,బి.కృష్ణయ్య, ప్రకాష్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు..



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువ కేంద్రం మండల అధ్యక్షుడు అందుగుల చెన్నకేశవులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్ లతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారివెంట వార్డు సభ్యులు అందుగుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్, వాసు, గుణశేఖర్, సంపత్, నాగరాజు, బాలకృష్ణ, అందుగుల శ్రీను, రమావత్ రమేష్ నాయక్, వస్కుల యాదయ్య తదితరులు ఉన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

## బోధిధర్మ యోగ ఆధ్వర్యంలో
# అంబేద్కర్‌కు ఘన నివాళులు

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 14 (జనం సాక్షి):**



భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు కొయ్యడ లింగస్వామి, కడవేరు చంద్రశేఖర్ భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చింతల రామకృష్ణ, కోశాధికారి కొండమడుగు మల్లేశ్, సహాయ కార్యదర్శి ధోర్నాల బాలరత్నం, రణం రాజశేఖర్, బిట్ల చంద్రశేఖర్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి
## ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు

**భువనగిరి, ఏప్రిల్ 14 (జనంసాక్షి)**

భువనగిరి పట్టణంలోని స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నిసంగి విద్యాసాగర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ గారి ఆశయాలు సమాజానికి మార్గదర్శకాలని, వాటి సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో శారదా, యాదగిరి, సురేష్, సోమయ్య, బొమ్మ వెంకటేష్, ఎడమ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.






## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్టిజన్ కార్మికుల ర్యాలీ
## ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పణ

**భువనగిరి, ఏప్రిల్ 14 (జనంసాక్షి)**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి డివిజన్‌లో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర చైర్మన్ సుంకు సతీష్ రెడ్డి నేతృత్వంలో ఆర్టిజన్ కార్మికులు ర్యాలీగా పాల్గొని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అంబేద్కర్ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కార్మికుల హక్కుల సాధనలో ముందుకు సాగుతామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డివిజన్ చైర్మన్ ఇంజ. మహేష్, కన్వీనర్ బొట్ల రమేష్, కో-కన్వీనర్ ఎడ్ల వెంకటేష్, ఎస్పీడీసీఎల్ కంపెనీ జాయింట్ సెక్రటరీ బొక్క పందరి రెడ్డి, కంపెనీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎలిమినేటి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ఆర్టిజన్ కార్మికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆదిరాల సుమలత రమేష్ కుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. వారివెంట మాజీ సర్పంచ్ ఆదిరాల రాములు, ఫీల్డ్ అసిస్టెంట్ వర్గాల సత్యనారాయణ, బొడ్డుపల్లి కళమ్మ, వార్డు సభ్యులు, జన చైతన్య యువజన సంఘం సభ్యులు, యువకులు తదితరులు ఉన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

**నేరేడుచర్ల (జనంసాక్షి)**

మున్సిపాల్టీ పరిధిలో రామాపురంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ మున్సిపల్ ఛైర్మన్ చందమల్ల జయబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త, భారత రత్న గ్రహీత, మహా మేధావి, అంటరానితనాన్ని నిర్మూలించి సమానత్వాన్ని చాటి చెప్పిన గొప్ప సంఘ సంస్కర్త అని వారు చూపిన మార్గంలో నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొదమగుండ్ల నాగరాజు, పోకబత్తిని శేఖర్, సామ సురేష్, వాసా విజయ్,నరసయ్య, లక్ష్మణ్,రమేష్, బాలు,హిందూజా, శ్రీను, సురేష్, సతీశ్,ఏసు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**చింతపల్లి, ఏప్రిల్ 14(జనంసాక్షి)**

చింతపల్లి మండల కేంద్రంలో డాక్టర్. బి . ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు..అనంతరం నాంపల్లి సీఐ రాజు, చింతపల్లి ఎస్సై రామ్మూర్తి అంబేద్కర్ విగ్రహం దగ్గర రోడ్డు రవాణా నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, 'ప్రమాద రహిత గ్రామం'గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని నాయకులు సమక్షంలో గ్రామస్థులందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అని అన్నారు.దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించడంతో పాటు, మహిళా సాధికారతకు మరియు కార్మికుల హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన కృషి అనిర్వచనీయం.ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి గ్రామ సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్, ఉపసర్పంచ్ రెహానా బేగం, పీసీసీ ఛైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర వెంకటయ్య,ముచ్చర్ల యాదగిరి, పవన్ కుమార్, యాదిగౌడ్, దాసరి శ్రీనివాస్, రియాజ్ పాషా, ప్రొఫెసర్ మల్లికార్జున్, వింజమూరి కృష్ణ మాదిగ, ఎర్ర జగన్, నరసింహ, అరెకంటి యాదయ్య, భావండ్లపల్లి చెన్నయ్య, గోవింద్ రవికుమార్, గుణమోని కొండల్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....



# అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి:ఎమ్మెల్యే కుంభం

**బీబీనగర్ (జనంసాక్షి):**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు. మండలంలోని నెమురగోముల గ్రామంలో జై భీమ్ ఆధ్వర్యంలో నూతనంగా నెలకొల్పిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే మంగళవారం ఆవిష్కరించారు. అలాగే బీబీనగర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి జయంతి ని పురస్కరించుకొని నివాళులు అర్పించి మాల మహానాడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని అంటరానితనాన్ని నిర్మూలించి సమానత్వాన్ని చాటి చెప్పిన గొప్ప సంఘ సంస్కర్త అయిన అంబేద్కర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు పాటుపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టులో ప్రత్యేక న్యాయ కోవిధుల ద్వారా పోరాటం కొనసాగిస్తున్నారని త్వరలో ఎస్సీ వర్గీకరణపై సానుకూల తీర్పు వస్తుందని అన్నారు. రాజ్యాంగ ఫలాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్రంలోని ఎస్సీలను అభివృద్ధి చేసే దిశగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎస్సీలను వర్గీకరణ చేసి చట్టబద్ధత కల్పించడం, అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద ఎస్సి విద్యార్థులకు సీట్ల సంఖ్యను పెంచడం, హాస్టల్లో డైట్ చార్జీలు పెంచడం, రాజీవ్ యువ వికాస్ పథకం ప్రారంభం, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్ వన్ టు ఫోర్ సర్వీస్ లలో, డీఎస్సీలో, వివిధ ఇతర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 1200 కు పైగా అభ్యర్థులు ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని కొండమడుగు, చిన్న రావులపల్లి, బట్టగూడం, వెంకిర్యాల ,గూడూర్, గుర్రాల దండి తదితర గ్రామాల్లో ఆయన విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు జై భీమ్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొట్టోల్ల నవనిత శ్యామ్ గౌడ్, మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్, సర్పంచ్ లు పంజాల శ్రీనివాస్ గౌడ్, స్వర్ణలత కృష్ణ మాజీ మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ ,బీఆర్ఎస్, బిజెపి మండల నాయకులు మోయిన్, నిఖిల్ రెడ్డి, శ్రీనివాస్ ,సుదర్శన్ రెడ్డి, సదానందం, ప్రభాకర్, మాల మహానాడు సంఘం నాయకులు బెజం శ్రీనివాస్, కట్ట రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, నవీన్ కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడ మండలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా రక్తదాన శిబిరంలో పలువురు నాయకులు రక్తదానం చేశారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి

**వలిగొండ, ఏప్రిల్ 14 (జనం సాక్షి)**

మండలంలోని ఎం తూర్కపల్లి గ్రామంలో డాబి ర్అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను అరుంధతి యువజన సంగం ఆధ్వర్యంలో బట్టు జహంగీర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అధితిగా గ్రామ సర్పంచ్ మాసంపల్లి తిరుమలేష్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయానికి మార్గదర్శిగా, అణగారిన వర్గాల అభ్యున్నతకు జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్ల ఐలయ్య,వార్డు నెంబర్ బట్టు నవీన్ ,అరుంధతి అధ్యక్షుడు బట్టు విజయ్ ,యూత్ కమిటీ సభ్యులు గ్రామశాఖ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బట్టు మల్లయ్య, ఉపాధ్యక్షుడు బట్టు భిక్షం, గ్రామస్తులు, వీర మహిళలు, తదితరు పాల్గొన్నారు.అలాగే మన ఊరు మన సేవ సమస్త సంస్థ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్ములించాలని స్టీల్ ప్లేట్లు, గ్లాసులను బట్టు సర్పంచ్, జాహింగిర్ చేతుల మీదుగా ఊరికి అధించడం జరిగింది.



మర్రిగూడ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## వేసవిలో ప్రజల దాహార్తిని తీరుస్తున్న సర్పంచ్ వల్లంల

### సర్పంచ్ సంతోష్ యాదవ్ చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

మర్రిగూడ, ఏప్రిల్ 14 (జనం సాక్షి )

ఎండలు మండిపోతున్న ప్రస్తుత వేసవి కాలంలో, ప్రజలు ఎదుర్కొంటున్న దాహార్తిని ముందుగానే గుర్తించి, యరుగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్, గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల, సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. సమాజ సేవలో ఎప్పుడూ ముందుండే సర్పంచ్, బాట సారులు, గ్రామ ప్రజల సౌకర్యార్థం, ఈ చలివేంద్రాన్ని ప్రారంభించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ వేసవి ఎండల్లో అల్లాడిపోయే ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఈ చలివేంద్రం ఒక వరప్రసాదమని, ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించే సర్పంచ్ సంతోష్ యాదవ్, చొరవ నిజంగా కొనియాడదగినదని గ్రామస్థులు కృతజ్ఞతాపూర్వకంగా కొనియాడుతున్నారు. మాజీ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్ తో కలిసి, ఆయన ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకరమని, ప్రజా ప్రతినిధులు ప్రజల ప్రాథమిక అవసరాల పట్ల, ఇంతటి బాధ్యతతో వ్యవహరించడం స్ఫూర్తిదాయకమని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్ చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలపై కృతజ్ఞతలు తెలియజేశారు.



# వైద్య విధాన పరిషత్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు

## మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ కృపా ఉషశ్రీ



**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :**
తిరుమలాయపాలెం మండల కేంద్రం లో వైద్య విధాన పరిషత్‌లో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం డాక్టర్ కృప ఉషశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించబడగా, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కృప ఉషశ్రీ మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా దేశానికి చేసిన సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే మూల సూత్రాలను రాజ్యాంగంలో పొందుపరిచిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆనాడు అంబేద్కర్ సమాజంలోని అణగారిన వర్గాలకు న్యాయం కల్పించేందుకు రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులను చేర్చారని, ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే విధంగా చట్టాలను రూపొందించారని గుర్తు చేశారు. ముఖ్యంగా విద్య, ఉపాధి, సామాజిక న్యాయం వంటి అంశాల్లో ఆయన చూపిన దూరదృష్టి నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను కేవలం జయంతి సందర్భాల్లో మాత్రమే కాకుండా, నిత్యజీవితంలో ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో వివక్షను తొలగించి, సమాన అవకాశాలు కల్పించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జీవిత చరిత్ర, సేవలపై చర్చలు నిర్వహించారు. మొత్తం కార్యక్రమం అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా స్ఫూర్తిదాయకంగా సాగింది. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం వైద్య విధాన పరిషత్ ప్రధాన వైద్యురాలు డాక్టర్ కృప ఉషశ్రీ, ఆర్ ఎం ఓ వైదేహి, ఎం ఎన్ ఆర్ హెడ్ సిస్టర్ రాజేశ్వరి, స్టేషన్ సూపర్వైజర్ కుమారి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మంకెన వాసు




**కూసుమంచి, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :**
మండలంలోని ముత్యాల గూడెం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకెన వాసు ఇటీవల ప్రకటించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా పదవి వరించి నేడు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ సమక్షంలో నూతన ఉపాధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎన్ని కేసులు ఎదురైనా జడవకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేశానని నేడు కూడా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరవేస్తూ పార్టీ ఆదేశానుసారం తన శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధి కోసం 2029 లో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో పార్టీని మరింత మెజార్టీతో గెలిపించే దిశగా పనిచేస్తానని ఆయన తెలిపారు. ఆయనకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదం.. వ్యక్తికి తీవ్ర గాయాలు

## - 108 వాహనంలో భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలింపు



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 14 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధి పోలవరం సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఏన్కూర్ మండలం జన్నారం గ్రామానికి చెందిన వెంగళరావు రామవరంలో నివాసం ఉంటున్నాడు. భద్రాచలం ఆర్టీసీ డిపోలో డ్రైవర్ (ఉద్యోగి) కాగా ఉదయం డ్యూటీ కి వెళ్తున్న క్రమంలో అతివేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం అతను ప్రయాణిస్తున్న బైకును ఢీ కొట్టినది. ఈ ఘటనలో వెంగలరావు కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించగా.. అంబులెన్స్ సిబ్బంది ఈఎంఎటి జ్యోతి, పైలెట్ విజయ్ భాస్కర్ సంఘటనా స్థలానికి చేరుకొని బాధితునికి ప్రాథమిక చికిత్స అందించి భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మానవహారం ప్రతిజ్ఞ



ములకలపల్లి : జనం సాక్షి ఏప్రిల్ 14 :
మండలం లోని జగన్నాథపురం ప్రధాన కూడలి లో ములకలపల్లి ఎస్సై మధు ప్రసాద్ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక లో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాలు గురించి మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని, పాదచారులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, డ్రైవింగ్ సమయంలో మద్యపానానికి దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంజ వినోద్, ఉపసర్పంచ్ జలగం మాధవి, ఈర్ల రామ్మోహన్ రావు, పిడియాల బుజ్జి, సురభి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





విద్య, సమానత్వం, స్వతంత్రం అనే శాశ్వత మూల్యాలకు ప్రాణం పెట్టిన మహానీయుడు, భారత రాజ్యాంగ శిల్పికర్త, ప్రపంచం మేధావి విశ్వరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా శతకోటివందనాలు. ఆయన ఆశయాలు, ఆలోచనలు ఈనాటి యువతకి, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు మార్గదర్శకంగా నిలవాలని మనసారా కోరుకుంటూ స్వాతంత్ర్య సమరయోధుడైన ఆమహనీయుడి జయంతి శుభాకాంక్షలు అని చింతకుంట్ల సర్పంచ్ కావటి వెంకటేష్ యాదవ్ అన్నారు. అనంతరం ఉపసర్పంచ్ దాసరి బాలకృష్ణ, వార్డు సభ్యులు పంది యాదయ్య, పంది ముత్యాలమ్మ, పంచాయతీ సెక్రటరీ కృష్ణ, గ్యార యాదయ్యలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. **జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

## కొండమల్లేపల్లి మండల పరిధిలోని దోనియాల



గ్రామంలో ప్రపంచ మేధావి, విశ్వరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి వేడుకలలో ఆల్ ఇండియా సమత సైనిక్ దల్ మండల కన్వీనర్ మేదరి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అందుగుల సీతయ్య, మాజీ సర్పంచ్ గుండాల యాదయ్య యాదవ్, ఇరిగి సహదేవులు, దాసరి సత్యనారాయణ, కున్ రెడ్డి శ్రీను, ఇడమోని సైదులు, అందుగుల జంగయ్య, ఎలిమినేటి రాములు, ఎలిమినేటి నరేష్, అందుగుల శ్రీను, అందుగుల లక్ష్మయ్య, సందె రాములు, దాసరి యాదగిరి, బాతుక రామకృష్ణ, గుండాల ఏడుకొండలు, బోడ నాగార్జున తదితరులు ఉన్నారు.
**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**



# స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్

## ఎస్సై మధు ప్రసాద్

### జగన్నాథపురం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ములకలపల్లి ( జనం సాక్షి ఏప్రిల్ 14):**
మండలం లోని జగన్నాథపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అంబేద్కర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జగన్నాథపురం మెయిన్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఒకకార్యక్రమం, అంబేద్కర్ చిత్రపటం వద్ద మరొక కార్యక్రమం నిర్వహించారు . ఈ రెండు కార్యక్రమాలకు సర్పంచ్ కుంజా వినోద్, స్థానిక ఎస్సై మధు ప్రసాద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ చదువు అంటే ఏమిటో తెలియని రోజుల్లో అంబేద్కర్ అనేక ఉన్నత చదువులు చదివి మేధావిగా మన రాజ్యాంగాన్ని రచించారని, అయన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. భారతదేశ చరిత్ర ఉన్నన్ని రోజులు అంబేద్కర్ అనే పేరు దినదినాభివృద్ధి చెందుతుంది అని ఆయన్ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జలగం మాధవి, సెక్రటరీ ఇబ్రహీం, పిడియాల బుజ్జి, కౌలూరి ప్రసాద్,ఈర్ల రామ్మోహన్ రావు, షేక్ జబ్బర్, పిడియాల వెంకటేశ్వర్లు, సోయం బోడప్ప,మిాడియం నారాయణ, రామాచారి, కూరం రామకృష్ణ, గుంటూరు సాయి, సురభి రాజేష్, తోకల వెంకటేశ్వర్లు, తాండ్ర సమ్మయ్య, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

## మునుగోడు కాంగ్రెస్ మైనార్టీ సెల్ డిమాండ్

**చండూరు, ఏప్రిల్ 14 (జనంసాక్షి)**
మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించాలని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు జన్ను రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు పార్టీ అధిష్టానాన్ని కోరారు. రాజగోపాల్ రెడ్డి మంత్రి అయితే మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని జన్ను అభిప్రాయపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు అండగా ఉండటంలో రాజగోపాల్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు. ముఖ్యమంత్రి మరియు కాంగ్రెస్ అధిష్టానం ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించి, రాబోయే మంత్రివర్గ విస్తరణలో ఆయనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జన్ను మాట్లాడుతూ, “రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కడం కేవలం ఒక వ్యక్తికి ఇచ్చే గౌరవం కాదు, ఇది మునుగోడు ప్రజల ఆకాంక్ష. ఆయన అనుభవం మరియు నాయకత్వ పటిమ రాష్ట్ర ప్రభుత్వానికి అదనపు బలాన్ని ఇస్తాయి,” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ మద్దతును తెలియజేశారు.



# విజయవంతంగా ముగిసిన సంస్కృతభారతి సంస్కృతసంభాషణ-శిక్షణాతరగతులు

**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం పట్టణంలోగల శ్రీరామకృష్ణ విద్యాలయం లో ఈ నెల 11వ తేది నుండి 14వరకు సంస్కృతభారతీ ఖమ్మం విభాగ నిర్వహణలో సంస్కృత సంభాషణ శిక్షణా శిబిరం జరిగింది. ఈ శిబిరానికి పిల్లల నుండి పెద్దలవరకు అనూహ్యస్పందన లభించింది. సంస్కృతభాషని నేర్చు కునేందుకు అధికసంఖ్యలో ఫాల్గొన్నారు. ఖమ్మంజిల్లా ప్రధానాధ్యక్షులైన సోమరాజు రాంకిషన్ రావు ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ శిక్షణాతరగతులను ప్రభాకరశర్మగారు, పద్మాంజలి, సత్యవతి నిరంజనరావు, రమణారెడ్డి తదితరులు తీస్కుని శిబిరాన్ని విజయవంతం చేసారు. చివరిరోజైన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయవాది దేవకీ వాసుదేవరావు, ప్రముఖ సంస్కృతాంధ్ర లెక్చరర్, కవి, రచయిత అట్లూరి వెంకటరమణ విచ్చేసారు. అట్లూరి వెంకటరమణ ఔత్సాహిక సంస్కృత అభ్యాసకులను ఉద్దేశించి అన్ని భాష లలో అమృత తుల్య మైన భాష సంస్కృత ˇమని వారసత్వగా వేలాది సంవత్సరాలుగా ప్రకాశిస్తున్న భాషను నేర్చుకుని మరింతగా వ్యాప్తి చేయటానికి సిద్దం కావాలని దిశానిర్దేశం చేసారు. వివిధ గ్రంథాల్లోని శ్లోకాలను ఉటంకిస్తూ భాష సొగసును వివరించారు. అనంతరం నిర్వాహకులు అట్లూరి వెంకట రమణను ఘనంగా సన్మానించారు..ఈ శిబిర నిర్వహణకు సహాయసహకార లందిచినందుకు శ్రీరామకృష్ణ విద్యాలయం ప్రధానాచార్యులైన సంతోష్ గౌతమ్కి సంస్కృతభారతీ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడమైనది.






## హాలియాలో అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**హాలియా, ఏప్రిల్ 14 జనంసాక్షి:**
అంబేద్కర్ జయంతి సందర్భంగా హాలియా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ, ప్రజల్లో చట్టపరమైన అవగాహన, క్రమశిక్షణ, బాధ్యతాభావం పెంపొందించాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించగా, హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్, ఉప చైర్మన్, కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. విద్యార్థులు, స్థానిక ప్రజలు కూడా పెద్ద ఎత్తున హాజరయ్యారు.అలాగే, రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా తొంభై తొమ్మిది రోజుల కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించారు. ఈ ప్రణాళికలో భాగంగా తలరక్ష కవచం, భద్రత పట్టా వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం వంటి నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సంకల్పించారు.



## చింతలపాలెం పాప వర్షిత రెడ్డి ఇంటర్ ఫలితాలలో అరుదైన రికార్డు

**చింతలపాలెం(జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా చింతలపాలెం గ్రామానికి చెందిన బోరెడ్డి రామిరెడ్డి కుమార్తె వర్షిత ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది.ఎంపీసీ విభాగంలో మొత్తం 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించింది. ప్రస్తుతం కోదాడలోని హైదరాబాద్ జూనియర్ కాలేజీలో చదువుతున్న వర్షిత, తన కృషి, పట్టుదలతో గ్రామీణ విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి న వర్షిత, కష్టపడి చదివి రాష్ట్ర స్థాయి లో అగ్రస్థానంలో నిలవడం విశేషం. తన విజయంపై స్పందించిన వర్షిత మాట్లాడుతూ నా తల్లిదండ్రుల ప్రోత్సా హం,గురువుల మార్గదర్శకత్వం వల్లే ఈ స్థాయి సాధించగలిగానని తెలిపింది. గ్రామ ప్రజలు, బంధువులు,ఉపాధ్యా యులు వర్షితను అభినందిస్తూ, భవిష్య త్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాల ని ఆశీర్వదించారు.

# విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించాలి

## హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

హాలియా జనం సాక్షి ఏప్రిల్ 14
అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో విద్యార్థులకు ఉత్తమమైన నాణ్యమైన విద్యను అందించా లని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. పి.ఆర్.టి.యు. టి. ఆధ్వర్యంలో మంగళవారం హాలియా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన అనుముల మండల పి.ఆర్.టి.యు.టి. ప్రధాన కార్యదర్శి మంచికంటి మధు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ స్వాగతం పలికారు.ముఖ్య అతిథిగా హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్య విద్య అందించడం మా బాధ్యత అని అన్నారు. హాలియా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకునూరి సత్యనారాయణ గౌడ్, అనుముల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు పిల్లి ఆంజనేయులు, నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, నాయుడుపాలెం సర్పంచ్ కందుల మదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంబేత్కర్ చూపిన మార్గంలో నడుద్దాం

**- సారపాక తన తండ్రి స్వర్గీయ ధరవత్ రాజు చేతుల మీదుగా ఎదిగింది**

**- మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్**

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 14 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- అంబేద్కర్ చూపిన మార్గంలో నడుద్దాం అని, ఆయన ఆశయాలను సాధిద్దామని సారపాక మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్ అన్నారు. అంబేత్కర్ 135 వ జయంతి " కార్యక్రమం లో భాగంగా "వెంకటరమణ సేవ సమితి సారపాక "వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేత్కర్ జయంతి వేడుకల లో ముఖ్య అతిధి గా సారపాక మాజీ సర్పంచ్ ధరావత్ చందు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేత్కర్ అందరి వాడని, ఆయన చూపిన మార్గం లో అందరం నడవాలి అని అన్నారు. డాక్టర్ బి. ఆర్. అంబేత్కర్ జీవిత కాలంలో ఆయన పడ్డ కష్టాలు ఇంకెవ్వరు పడకూడదని, బడుగు బలహీన వర్గాల వారికి పెద్దపీట వేసి ఆయన రాజ్యాంగ రచనలతో అందరికి సమానత్వం ఉండాలని సూచించారన్నారు. సారపాక గ్రామం తన తండ్రి స్వర్గీయ ధరవత్ రాజు చేతుల మీదుగా ఎటు చుసిన 4 కిలోమీటర్లు విస్తరించ్చిందని ఆయన చేతుల మీదుగా పెరిగిన గ్రామంగా అభివర్ణించారు. సారపాక ప్రజలకు ఎల్లవేళలా అందుబాట్లో ఉండి సేవలు అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ సమితి అధ్యక్షురాలు దాసరి వెంకట రమణ, జానకమ్మ, రాణి, జె. బి. యూత్ యువకులు మోహన్, రాంబాబు, తుమ్మల కిరణ్, చెలికాని జర్జ్, గణేష్, శ్రీను, రంగా ఇంకా అంబేత్కర్ శ్రీ కృష్ణ నగర్ కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## హాలియలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు.

**హాలియా, ఏప్రిల్ 14 జనంసాక్షి:**
హాలియా మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ లక్ష్మి నరసింహ గార్డెన్స్లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు, బుసిరెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు పాండన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజలు భారీగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పాండన్న జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యవర్గ సభ్యులు పాండన్నను ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్రీయ సాధు సంఘ పరివార్ అధ్యక్షులు, చేజెర్ల పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శ్రీనివాసానంద స్వామిజీ మహారాజ్ను పాండన్న సన్మానించారు.అలాగే బందిలి పెద సైదులు శివాలయ కమిటీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కత్తి కోటిరెడ్డి, రమణ శర్మలను కార్యవర్గ సభ్యులు, పట్టణ ప్రముఖులు సత్కరించారు. కార్యక్రమంలో పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోగా, పెద్దల చెక్క భజన బృందాలు సభకు విచ్చేసిన ప్రజలను మంత్రముగ్ధులను చేశాయి.రిటైర్డ్ ప్రొఫెసర్ అన్నదానం సుబ్రహ్మణ్యం, సహాయ ప్రొఫెసర్ డాక్టర్ కళ్ళెం స్వప్నలు హిందుత్వంపై చేసిన ఆధ్యాత్మిక ప్రసంగాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.భజన పోటీల్లో ప్రతిభ కనబరిచిన రెండు బృందాలకు పాండన్న బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా పదకొండు వేల నూరుపదకొండు రూపాయలు, రెండవ బహుమతిగా ఐదు వేల నూరుపదకొండు రూపాయలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా పాండన్న మాట్లాడుతూ.. డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ 1925లో ఆర్ఎస్ఎస్ను స్థాపించి దేశవ్యాప్తంగా విస్తరింపజేశారని తెలిపారు. స్వతంత్ర భారత నిర్మాణంలో యువత కీలక పాత్ర వహించాలని, ధర్మ పరిరక్షణకు అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు. మహిళల సాధికారతకు ఆయన ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు.పంచ పరివర్తనలో భాగంగా హిందువుల ఐక్యత, కుటుంబాల్లో సమగ్రత, స్వదేశీ వస్తువుల వినియోగం, పర్యావరణ పరిరక్షణ, పౌర నియమాల పాటించడం వంటి అంశాలు సమాజాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మందా నరేందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, గుర్రం ప్రభాకర్ రెడ్డి, గుండెబోయిన వెంకన్న, గజ్జల శివారెడ్డి, యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి తదితరులు, కార్యవర్గ సభ్యులు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాల కోసం కలిసి పని చేద్దాం : సర్పంచ్ సైదమ్మ కొండల్

**కూసుమంచి, ఏప్రిల్ 14 (జనంసాక్షి) :** భారత రాజ్యాంగ శిల్పి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండలంలోని నాయకన్ గూడెం బస్టాండు ఆవరణలో అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ కంచరి సైదమ్మ కొండల్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని నేడు అట్టడుగున ఉన్న ప్రజలు అనుభవిస్తున్న ఫలాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే వస్తున్నాయని అలాంటి మహానుభావుడి ఆశయాల కోసం అందరం కలిసి పని చేద్దామని ఆమె పిలుపునిచ్చారు అనంతరం చిలక బత్తిని పొట్టయ్య కుమారులు చిలబపత్తిని వీరయ్య, చిలబత్తిని రాము నిరుపేద కుటుంబాలకు సుమారుగా 15 వేల రూపాయల చీరలను వారి కుటుంబ సభ్యులు స్థానిక వార్డు మెంబర్ చిలకపత్తిని రమాదేవి మరియు స్థానిక నాయకుల చేత అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ మారోజు భీష్మాచారి, స్థానిక వార్డు సభ్యులు భయ్యా వినయ్ కుమార్, గడ్డం ధనమ్మ, జంపాల విజయ, ఎస్.కె మల్సూర్ కూసుమంచి మండల పరిషత్ మాజీ సభ్యులు సింగం దామోదర్, ఎండి జహంగీర్ షరీఫ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గొల్లపూడి వీరన్న, గడ్డం గంగయ్య యాదవ్, ఉపాధ్యాయులు మండవ నరసయ్య గౌడ్, పొట్ట పింజర కృష్ణ , స్థానిక డీలర్ తిప్పర్తి సైదులు , కంచరి కొండలు, కిన్నర సైదులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**టేకులపల్లి, ఏప్రిల్ 14 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని సులానగర్, ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో, సేవాలాల్ గుడి ఆవరణంలో గల రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీడీవో మల్లీశ్వరి, ఎంపీ ఓ జె ఎల్ గాంధీ, సీఐ బత్తుల సత్య నారాయణ, ఎస్సైలు రాజేందర్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్, బిఆర్ఎస్,మాల మహానాడు ఎమ్మార్పీఎస్, సిపిఐ, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు తదితర పార్టీల నాయకులు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.














## దురదపాడు శివారులో
# పేకాట గుట్టు రట్టు
### ఆరుగురు అరెస్ట్,నగదు బైక్‌లు స్వాధీనం..

**దమ్మపేట ఏప్రిల్ 14(జనంసాక్షి):** దమ్మపేట మండలం దురదపాడు గ్రామ శివారులో అక్రమంగా పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్లపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి రూ.7,400 నగదు,ఐదు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల సమాచారం మేరకు,గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు గుప్తంగా పేకాట నిర్వహిస్తున్నారని సమాచారం అందడంతో ఆకస్మికంగా దాడి చేపట్టారు.ఈ దాడిలో ఆరుగురిని పట్టుకొని స్టేషన్‌కు తరలించారు.ఈ ఘటనలో మరో ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి అక్కడి నుంచి పరారయ్యారు.వారిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.అరెస్టు చేసిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మండల వ్యాప్తంగా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

### జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా హాఫీజుద్దీన్ ప్రమాణస్వీకారం



**కూసుమంచి, ఏప్రిల్-14 (జనంసాక్షి ) :** సుదీర్ఘకాలం పాటు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేసి మచ్చలేని నాయకుడుగా ఎదిగిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మహమ్మద్ అఫీజుద్దీన్ ఇటీవల పిసిసి ప్రకటించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పదవి వరించి నేడు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం సంజీవరెడ్డి భవన్లో జరిగిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ సమక్షంలో హాఫీజుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల చేతకు తీసుకు వెళుతూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ 2029 లో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా పనిచేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# కోల్ ట్రాన్స్పోర్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి:ఐఎఫ్‌టియు



**టేకులపల్లి, ఏప్రిల్ 14(జనంసాక్షి):** కే ఓ సి నుండి కొత్తగూడెం సీ హెచ్ పి కి బొగ్గురవాణా చేస్తున్న కార్మికుల నూతన వేతనాలను పెంచాలని తెలంగాణ ప్రగతిశీల ఆటోడమోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు, ఎం.డి.రాసుద్దీన్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ డిమాండ్ చేశారు.మంగళవారం టేకులపల్లిలో లక్ష్మీనరసింహస్వామి,శ్రీదేవి కోల్ ట్రాన్స్పోర్ట్ కార్మికుల గ్యారేజీల వద్ద ఏర్పాటుచేసిన జనరల్ బాడీలలో వారు పాల్గొని మాట్లాడారు.రేయనక పగలనకా నిత్యం బొగ్గు రవాణా చేస్తున్న కార్మికులు చాలీచాలని వేతనాలతో దుర్భరమైన జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్ధమైన హకులు,సౌకర్యాలు అమలు చేయటం లేదని విమర్శించారు.వేతనాల పెంపుదల కై, హక్కుల సాధనకై ఐఎఫ్టియు నిర్వహించే పోరాటాలలో కార్మికులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు మోరె వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో నాయకులు భూక్య రామ్మోటి, పూనెం వెంకటేశ్వర్లు,టి. రాములు, మోకాళ్ళ సందీప్,వై.రమేష్, రమణయ్య,అశోక్ నేపాల్ తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘన నివాళులు




**మణుగూరు, ఏప్రిల్ 14 (జనంసాక్షి):** అంబేద్కర్ ఆలోచనలు నేటి సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని సబ్ డివిజనల్ అధికారి వంగా రవీందర్ రెడ్డి అన్నారు. మంగళ వారం మణుగూరు అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మణుగూరు అంబేద్కర్ సెంటర్ నుంచి సురక్ష బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అణగారిన వర్గాల కోసం అవమానాలను ఎదుర్కొంటూ, అంటరానితనానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అద్దంకి నరేష్, ఎం పి ఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు, ఎం ఈ ఓ స్వర్ణ జ్యోతి, సి ఐ నాగబాబు, ఎస్ ఐ లు నగేష్ శ్రావణ్, వివిధ పార్టీ నాయకులు,కుల సంఘ నాయకులు, పట్టణ ప్రముఖులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**పినపాక, ఏప్రిల్ 14 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు ,పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల్లో జరిగిన వేడుకల్లో భాగంగా తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ ఏడీ తాతారావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు భారతదేశ ప్రజల సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం పై ప్రతిబింబిస్తాయని అన్నారు. ఆయన కృషి తోటే దేశ పౌరులకు భారత రాజ్యాంగం రూపంలో సమాన హక్కులు లభించాయని, దళితులు, పేదలు, అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యను ఆయుధంగా చేసుకొని వారి జీవితాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న నిర్వహించుకుంటామని, జయంతి వేడుకలు పండుగ మాత్రమే కాదని సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన సందర్భంగా చూడాలని, దేశ పౌరులు అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తూ సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.





## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూస్తాం సర్పంచ్ బొర్రా లలిత

**చంద్రుగొండ,ఏప్రిల్ 14(జనంసాక్షి):**
చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామపంచాయతీ బాలికుంట గ్రామంలో నీటి సమస్య ఉన్న విషయాన్ని తెలుసుకొని సర్పంచ్ బుర్ర లలిత ఆధ్వర్యంలో బోర్వెల్ ఏర్పాటుకు తీర్మానం చేశారు. అదేవిధంగా బోర్వెల్ ఏర్పాటుకు స్థల సేకరణ చేసి బోర్ వెల్ పాయింట్ వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లలిత మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్ వీసం రాములు మల్లం కృష్ణయ్య బోడా బాలు బోడ శీను, అజ్మీర రమేష్ ఆంగోతు లక్ష్మణ్ చల్ల రంగయ్య బత్తుల రాంబాబు నాని చల్ల గోపాల్ కృష్ణయ్య చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా గొల్లపూడి వీరన్న

**కూసుమంచి, ఏప్రిల్ -14, (జనంసాక్షి) :**



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నాయకన్ గూడెం గ్రామానికి చెందిన గొల్లపూడి వీరన్న ఇటీవల పిసిసి ప్రకటించిన జాబితాలో పదవి వరించి నేడు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మల్లు బట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వీరన్న మాట్లాడుతూ పార్టీ ఆదేశానుసారం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ అట్టడుగున ఉన్న ప్రజల సంక్షేమం కోసం పాటుపడతానని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి,, నాయకన్ గూడెం సర్పంచ్ కంచరి సైదమ్మ కొండల్,, ఉప సర్పంచ్ మారోజు భీష్మాచారి, కూసుమంచి మండల పరిషత్ మాజీ సభ్యులు సింగం దామోదర్, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గడ్డం గంగయ్య యాదవ్, కాసాని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి అంబేద్కర్ సేవలు మరువలేనివి

**పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం**

**పినపాక, ఏప్రిల్ 14 (జనంసాక్షి):**
దేశంలో అంబేద్కర్ సేవలు మరువలేని పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం మంగళవారం అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సర్పంచులు తోలం స్వప్న, అరిగెల అలివేలు, మధ్యల సమ్మయ్య, మట్ట బాబురావు, ఉప సర్పంచులు ధనలక్ష్మి, నిట్ట శిరీష, సందీప్ రెడ్డి, బోడ తిరుపతి, సంపత్, శ్రీనివాస్ రెడ్డి, స్వతంత్ర రెడ్డి, నాగయ్య, తులసమ్మ, నరసింహారావు, సైదులు, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## తప్పిపోయిన వ్యక్తిని కుటుంబం చెంతకు చేర్చిన అన్నం ఫౌండేషన్

**ఖమ్మం, ఏప్రిల్ 5, (జనంసాక్షి) :**
ఖమ్మం రూరల్ పోలీస్ పరిధిలోని సింహాద్రి నగర్ ప్రాంతంలో గుర్తుతెలియని మతిస్థిమితం లేని వ్యక్తి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుండగా, స్థానికులు డయల్ 100కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న అన్నం ఫౌండేషన్ ప్రతినిధులు, పోలీసుల సమక్షంలో ఆ వ్యక్తిని తమ సంరక్షణలోకి తీసుకుని ఆశ్రమానికి తరలించారు. అక్కడ వైద్య సేవలు అందించడంతో కొంత కోలుకున్న అతను తన వివరాలు వెల్లడించాడు. అతను ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, బలియా జిల్లా గోగరా గ్రామానికి చెందిన కన్నయ్య చౌహాన్‌గా గుర్తించారు. తండ్రి చంద్రదీప్ చౌహాన్, తల్లి పాతియా దేవి, భార్య ఆశా దేవి అని తెలిపాడు. అతనికి నలుగురు పిల్లలు, ముగ్గురు అన్నదమ్ములు, ఒక అక్క ఉన్నట్లు వెల్లడైంది. వీడియో కాల్ ద్వారా కుటుంబ సభ్యులు కన్నయ్యను గుర్తించగా, ఉత్తరప్రదేశ్ నుంచి తల్లి, భార్య, తమ్ముడు, బాబాయి సహా ఐదుగురు ఖమ్మంకు చేరుకున్నారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, కన్నయ్య గత 10 సంవత్సరాలుగా మతిస్థిమితం కోల్పోయి చికిత్స పొందుతూ ఉండగా, నాలుగు నెలల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయి కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యులు చేరుకున్న అనంతరం, కన్నయ్యను ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసుల సమక్షంలో కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు కీలక పాత్ర పోషించారు. కుటుంబ సభ్యులను ఆశ్రమానికి తీసుకెళ్లి భోజనం ఏర్పాటు చేసి, రాత్రి ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద వారికి వీడ్కోలు పలికారు. తమ కుమారుడు, భర్తను తిరిగి అందించినందుకు కుటుంబ సభ్యులు అన్నం ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు

**పినపాక, ఏప్రిల్ 14(జనంసాక్షి):**



ఏప్రిల్ ,మే నెలల్లో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉంటాయని వీటి నివారణకై మండలంలోని ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొని ప్రతి ఒక్కరు అప్రమత్తతతో వ్యవహరించాలని పినపాక మండల కేంద్రంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయ సిబ్బంది ఈ సందర్భంగా మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ఒక నౌకలో జరిగిన అగ్ని ప్రమాదంలో విధి నిర్వహణలో ఉన్న 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది అసువులు బాసిన కారణంగా వారి జ్ఞాపకార్థం అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం వేసవి కాలంలో అధికంగా అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది... కావున ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రభుత్వం తరఫున ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని ఈ వారోత్సవాల ద్వారా ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై చైతన్యం పెంచడం ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో తెలియజేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు . చిన్న జాగ్రత్తలతో పెద్ద అగ్ని ప్రమాదాల నుంచి కాపాడుకోవచ్చని, గ్రామాల్లోని ప్రజలు తమ గృహాల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా, గ్యాస్ లీకేజీని అరికట్టటం వంటి తగు జాగ్రత్తలతో వ్యవహరించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా నివారించే అవకాశం ఉందని అన్నారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే 101 కి చరవాణి ద్వారా సమాచారం అందిస్తే వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది స్పందించి ప్రమాద తీవ్రతను తగ్గించి, ఆస్తి నష్టం ,ప్రాణష్టం జరగకుండా కాపాడే వీలు ఉంటుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది వెంకటాద్రి, చందు, రామానాయుడు, ఉదయ్ తేజ పాల్గొన్నారు.





## దేశం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**అంబేద్కర్ స్ఫూర్తితోనే ప్రజా పాలన**

**అంబేద్కర్ జయంతి సభలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత**

**మధిర, ఏప్రిల్ 14 (జనంసాక్షి):**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ భవిష్యత్తులో ముందుగానే ఊహించి దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత కొనియాడారు. మధిర మున్సిపాలిటీ 4వ వార్డు ఇల్లందులపాడులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఆ వార్డు పెద్దలు, యువకులు అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు, సామినేని రామనాథం,చావా వెంకటేశ్వరరావు,బోడిపూడి గోపీనాథ్,తాళ్లూరి రాధా కుమార్,తాళ్లూరి భాస్కర్,మారేపోగు లాజర్, కోట.సుబ్బారావు,నంద్రు సువార్త,సంగేపూ రామారావు,రవి,శ్యామ్, రాజు,కనీభంపాటి,మురళీ,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



**చంద్రుగొండ, ఏప్రిల్ 14( జనంసాక్షి):**
చంద్రుగొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. తొలుత బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వివిధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు . అనంతరం వక్తలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తోడ్పడిన విధానాన్ని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు.

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు

**మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు**

మణుగూరు, ఏప్రిల్ 14 (జనం సాక్షి):
దళితుల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు పూల మాల వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...డాక్టర్ అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడి, వారికి విద్య, ఉపాధి, సామాజిక గౌరవం కల్పించేందుకు రాజ్యాంగంలో బలమైన హామీలు అందించారు. ఈ కార్యక్రమంలో సుంకన్నపల్లి నాగరాజు కన్నెగంటి వేణు పుడుతూరి విక్రమ్ బోయిల్ల రాజు శ్రీరామ్ మూర్తి రవి సందీప్ మధు సి హెచ్ ప్రశాంత్, సిద్దెల కృష్ణ, లింగంపల్లి రమేష్, రావులపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ అనిల్ కుమార్, ప్రవీణ్ మధు భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



# సురక్షిత ప్రయాణానికి పకడ్బందీ చర్యలు

## సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 14 (జనంసాక్షి):** ప్రజల ప్రాణాల రక్షణ కోసమే పోలీసు శాఖ అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని చేపట్టిందని సిఐ నవీన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని చౌరస్తాలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్ఐ అజ్మీరా రమేష్ తో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్డు భద్రత విషయంలో ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలనే లక్ష్యంతో వాహనదారులకు యువకులకు రోడ్డు భద్రతా నియమాలు ట్రాఫిక్ నిబంధనలను సూచిస్తున్నామన్నారు. వాహనదారులు మద్యం సేవించి, ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపకూడదన్నారు. అతివేగం అత్యంత ప్రమాదకరమని అన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం నేరం అన్నారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఇది ప్రాణ రక్షణకు అత్యంత ముఖ్యమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో సీట్ బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి నియమాలు ప్రమాదాలను గణనీయంగా తగ్గిస్తాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మన దేశంలోనే జరుగుతున్నాయని ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, రోడ్డు వెంట ఉన్న వారు ఎక్కువ సంఖ్యలో మృతిచెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎస్ఐ అజ్మీరా రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇప్పటికే అన్ని గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించామన్నారు. త్వరలో రోడ్డు భద్రతా సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి అవసరం ఉన్న దగ్గర స్పీడ్ బ్రేకర్లు, సీసీ కెమెరాలు, ప్రత్యేక నిఘా పెంచుతామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామని సురక్షిత ప్రయాణం సంతోషకర గమ్యం అనే లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపుతూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పసునూరి యుగేందర్ రెడ్డి, జబ్బు యాదయ్య, రామావత్ తులసిరామ్, ఉపసర్పంచ్ కొడిదల పద్మ వెంకటయ్య, వార్డు సభ్యులు నజీర్ మౌలానా, బొడిగె శంకర్ గౌడ్, ముచ్చర్ల కరుణాకర్, పంచాయతీ సెక్రెటరీ డాకు నాయక్, మండల విద్యాధికారి నాగేశ్వరరావు, బిజెపి మండల అధ్యక్షుడు భూతరాజు భరత్, అంబేద్కర్ యువ కేంద్రం మండల అధ్యక్షుడు అందుగుల చెన్నకేశవులు,కొట్ల జగదీశ్ పటేల్, పిల్లి సత్యనారాయణ, అందుగుల వెంకటేష్, అనిల్, రమావత్ రమేష్ నాయక్, అందుగుల సీతయ్య, యేకుల సురేష్ కుమార్, రమావత్ మంజుల, ఎదుళ్ల ఎల్లయ్య, సమతా సైనిక్ దళ్ సభ్యులు, ఎమ్మార్పీఎస్, వివిధ పార్టీల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంఘం రాష్ట్ర మహాసభలు

# జయప్రదం చేయాలి

**బీబీనగర్ (జనంసాక్షి):** తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 23, 24, 25 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో నిర్వహించనున్న 3వ రైతు సంఘం రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ కోరారు. బీబీనగర్ మండలంలోని జమీలపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన రైతు సంఘం సమావేశంలో మహాసభల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు, బహుళజాతి కంపెనీల విత్తనాలను దిగుమతి చేసుకొని విత్తన సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతాంగంపై పెను భారాలు మోపే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలపై ఈ రాష్ట్ర 3 వ మహాసభలలో సమగ్రంగా చర్చించి దిశా నిర్దేశం చేయనున్నామని తెలిపారు . కొత్తగూడెం పట్టణంలో జరిగే మూడు రోజుల మహాసభలకు ఆల్ ఇండియా కిసాన్ సభ అఖిల భారత అధ్యక్షులు అశోక్ ధావలే ,ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ తోపాటు జాతీయ రాష్ట్ర రైతు ఉద్యమ నాయకులు పాల్గొన నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రేసు రామచంద్రారెడ్డి, కదారి బిక్షపతి, మరిపడిగ ఆంజనేయులు, కొలిచలమ కృష్ణ, కాట్రోత్ బాలు నాయక్, గాడి ఆంజనేయులు, బోనాల పెంటయ్య, రామిడి బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాతకు జయంతి నివాళులు



**కనగల్లు ఏప్రిల్ 14 (జనం సాక్షి)** భారత రాజ్యాంగ నిర్మాత, దళిత, పీడిత, అట్టడుగు వర్గాల ప్రజల ఆశయాల సాధకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను కనగల్ మండల కేంద్రంలో దళిత ఐక్యవేదిక కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలో నీ అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల ఆధ్వర్యంలో పూలమాలవేసి చిత్రపటానికి ఘన నివాళులర్పించి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని నినాదించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో వివిధ దేశాల పరిపాలగ్రంథాలను సేకరించి రెండు సంవత్సరాల పైచిలుకు రాత్రి పగలు శ్రమించి భారతదేశానికి కూడా ఒక పరిపాలన దిక్సూచి కావాలని తపించి రాజ్యాంగ రచించి భారతదేశానికి అందించిన గొప్ప మేధావని వక్తలు ఆయన సేవలను కొనియాడారు. పదవులు కాదు ప్రజల ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం పనిచేసిన వ్యక్తులే ప్రజల మనసు లలోస్థిరస్థాయిగా నిలిచిపోతారని, ఎప్పుడూ అంబేద్కర్ తపించేవాడని గుర్తు చేశారు. కార్యక్రమానంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.దళిత ఐక్యవదిక అధ్యక్షుడు మేకల నరసింహా అధ్యక్షత వహించక ఈ కార్యక్రమంలో ఆర్టిఏ జిల్లా సభ్యులు కే రాజారెడ్డి, ఎస్సై కే రాజీవ్ రెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో పి.సతీష్ కుమార్, ఎక్స్ జడ్పిటిసిలు నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ చిట్ల వెంకటేశం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జి అనుప రెడ్డి, సర్పంచులు నర్సింగ్ మురళీధర్ గౌడ్, కా రింగ్ జానయ్య గౌడ్, వంపు నాగమణి జానయ్య, పోచమల్ల సురేష్, కొండా రవళి అంజయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు పోలే వెంకటాద్రి మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు కందుల మోహన్ మాది గ, జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి, తురకపల్లి మాజీ సర్పంచ్ ఆది మల్ల లింగయ్య, వంగూరి శంకర్, ఎక్స్ కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఆఫీస్ దళిత సంఘ నాయకులు కందుల మారయ్య, దుబ్బా దేవేందర్, దుబ్బా సత్యనారాయణ, పందుల రాజా, కొండ నరేందర్, కంబాల శివ లీల, కందుల వెంకటేష్, నాగేంద్రబాబు, పెరిక శ్రీను, దుబ్బ నాగరాజు, కొండ కోటేష్ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళులు**

బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కనగల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బిజెపి నాయకులు పిండి పాపిరెడ్డి, పి బిక్షం, పంతంగి సైదులు గౌడ్, తిరందాసు కనకయ్య, నీలకంఠం వెంకన్న, ఒర్సు శ్రీను, తదితరులు ఉన్నారు.



## ఘనంగా భీమ్ జయంతి

**దేవరకొండ,ఏప్రిల్ 14(జనం సాక్షి)** దేవరకొండ పట్టణంలోని కోర్టు ఆవరణలో న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్ పర్సన్ కే. అనిత,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి. స్నేహ ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, నేమ్మి కంటి గౌరీ శంకర్, వనం జగదీశ్వర్, వస్కూల శ్రీనివాసులు, చేనగాని అశోక్, ఇడం రవికుమార్, ఉప్పల రమేష్, ఎండి రియాజుద్దీన్, సభావత్ శ్రీకాంత్, యాదయ్య, శంకర్, బోలె సాయి, నక్క వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, బొడ్డు ఆంజనేయులు, శ్రీరామ్, సురేష్, రమేష్, షణ్ముఖ, బిక్షపతి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# డబ్బులొచ్చే పనికైతే వేగం - ప్రజా రక్షణకైతే నిర్లక్ష్యం

## విద్యుత్ అధికారులపై
## మాడుగులపల్లి ప్రజల ఆగ్రహం




**మాడుగులపల్లి ఏప్రిల్ 14 (జనంసాక్షి ):** మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ అధికారులు కేవలం స్వప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రజా రక్షణను గాలికొదిలేశారని మండల ప్రజలు బాహాటంగా ఆరోపిస్తున్నారు సబ్ స్టేషన్ సమీపంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభంపై పత్రికల్లో వార్తలు వచ్చినా స్పందించకపోవడం వెనుక అధికారుల అసలు ఉద్దేశాలపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**డబ్బుల కోసమే ప్రాకులాట?**

అధికారులకు లాభం చేకూరే పనులు లేదా ముడుపులు ముట్టే పనులు అయితే నిమిషాల మీద పూర్తవుతాయని, కానీ ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఇలాంటి పనులను మాత్రం నెలల తరబడి పెండింగ్లో పెడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. హైవే (జాతీయ రహదారి) కి ఆనుకొని ఉన్న స్థలంలో ఈ స్తంభం ఉండటంతో, ఆ పనులు చేయడం వల్ల తమకు ఎలాంటి అదనపు ప్రయోజనం ఉండదనే ఉద్దేశంతోనే అధికారులు మొహం చాటేస్తున్నారని ప్రజలు ప్రధానంగా ఆరోపిస్తున్నారు.

**హైవే పక్కనే మృత్యుపాశం**

ఈ స్తంభం రోడ్డు పక్కనే ఉండటంతో నిత్యం వందలాది వాహనాలు, ప్రయాణికులు అటుగా వెళ్తుంటారు రోడ్డు విస్తరణ లేదా ఇతర కారణాల వల్ల అక్కడ పని చేయడం ఇబ్బంది అని సాకులు చెబుతూ, ప్రమాదం జరిగే వరకు కాలయాపన చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అధికారుల కళ్ళముందు డబ్బులు కనబడినప్పుడు లేని నిబంధనలు, ప్రజా సమస్యల దగ్గరికి వచ్చేసరికి అడ్డం వస్తున్నాయా? అని నిలదీస్తున్నారు.

**ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలి**

కేవలం స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేస్తూ, హైవే పక్కన ప్రమాదకరంగా ఉన్న స్తంభాన్ని పట్టించుకోని స్థానిక అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు తక్షణమే ఆ స్తంభాన్ని సరిచేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ జయంతి




**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి కార్యక్రమాన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం బహిరంగ సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ..ఎవరైతే సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉంటారో వారే దళితులని దళితులే రాజ్యాధికారాన్ని చేపట్టాలన్న అంబేద్కర్ మహాశయుని కలలను నిజం చేసేందుకు అందరూ కంకణ బద్ధులు కావాలని,అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం అంబేద్కర్ మహాశయుని పుణ్యమే అని ఆయన రాసిన ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని రిజర్వేషన్లు అనేది అంబేద్కర్ కల్పించినవేనని ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించింది కూడా అంబేద్కర్ అనే విషయాన్ని అందరూ గుర్తించాలని రిజర్వేషన్ అనేది విద్య కొరకు ఉద్యోగుల కొరకు రాజకీయాల కొరకు అయితే రాజకీయాలకు మాత్రమే పరిమితి ఉంటుందని విద్యా ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లకు పరిమితి లేదని వారు అన్నారు. సభకు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ రాపోల్ నవీన్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ చరమందరాజు తాసిల్దార్ సురిగి సైదులు, ఎస్ఐ రవీందర్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, కౌన్సిలర్లు దొండపాటి అప్పిరెడ్డి, ఎస్ కె హుస్సేన్, ఎస్ కే ఖలీల్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు పారేపల్లి శేఖర రావు, జనసేన జిల్లా అధ్యక్షుడు సరికొప్పుల నాగేశ్వరరావు, పెరుమాళ్ల సతీష్, పల్లెపంగ నాగరాజు, రామ్ సైదులు, జింకల భాస్కర్, చిలకరాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్, బాల వెంకటేశ్వర్లు, అవిరేండ్ల నాగేందర్, దిర్శంచర్ల సర్పంచ్ బుర్రి శ్రీనివాస్, అబ్రహం, పాల్గొన్నారు.



## నిబంధనలు పాటిద్దాం.. ప్రాణాలను కాపాడుకుందాం

### ఎస్సై వెంకన్న పిలుపు

### అంబేద్కర్ సాక్షిగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ

### చేపూరులో అవగాహన కల్పించిన ఎస్సై వెంకన్న

**గుర్రంపోడు ఏప్రిల్ 14,(జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం చేపూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గుర్రంపోడు ఎస్సై వెంకన్న మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని, అప్పుడే రోడ్డు ప్రమాదాలను అరికట్టగలమని ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల రోడ్డు భద్రత ప్రణాళికలో భాగంగా, గ్రామస్థులందరూ రోడ్డు నియమాలను గౌరవించాలని కోరారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, అతివేగాన్ని నియంత్రించడం వంటి అంశాలపై గ్రామస్థులకు వివరించారు. అనంతరం తహశీల్దార్ కరుణ శ్రీ మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, ప్రమాద సమయాల్లో 'గోల్డెన్ అవర్'లో బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులతో కలిసి రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారపాక ఈశ్వరమ్మ , నరేందర్,ఉప సర్పంచ్ ఏరుకొండ నరసింహ , వార్డు సభ్యులు సీత చిన్నబాబు , బుర్రి మహేష్, నిరసనమెట్ల మహేష్, నడ్డి శంకరయ్య, నీలకంతం సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి లు రామస్వామి, సంధ్య, ఏఎన్ఎం పారిజాత, అన్వేష్, సాయి, హరి, కిలారి రామలింగం స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి స్ఫూర్తితో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇందిరా మహిళా శక్తి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు



**సూర్యాపేట ఏప్రిల్ 14,(జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలకు అందజేస్తున్న పదకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, గృహనిర్మాణ శాఖ సంయుక్తంగా నేషనల్ అకాడమి ఆఫ్ కంస్ట్రక్షన్స్ నాక్ ద్వారా ఇచ్చిన శిక్షణలో పాల్గొన్న లబ్దిదారులకు అదనపు కలెక్టర్ చేతుల మీదిగా సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ నిర్మాణాల్లో సభ్యులను భాగస్వాములుగా చేస్తూ వారికి అదనపు జీవనోపాధిని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించినట్లు వివరించారు. సెర్ఫ్ ద్వారా సెంట్రింగ్ పనులలో అవగాహన కలిగిన మహిళా సంఘాల కుటుంబసభ్యులను గుర్తించి వారికి నాక్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ పొందిన 30 మంది లబ్దిదారులకు ప్రభుత్వ సహకారంతో బ్యాంకు రుణాలను అందజేసి సెంట్రింగ్ యూనిట్ ఎర్పాటు చేయించి గృహనిర్మాణ శాఖ ద్వారా వారికి ఇందిరమ్మ ఇండ్లకు సెంట్రింగ్ పనులు చేయించి, వారికి ఉపాది అవకాశాలు కల్పించడమే లక్ష్యమని అన్నారు. దీంతో గ్రామాల్లో సెంట్రింగ్ పని చేయువారి కొరత తీరడంతో పాటు వారికి అదనపు జీవనోపాధి లబిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ అదనపు పథక సంచాలకులు సురేష్, హౌసింగ్ ఏఈ అబ్దుల్, న్యాక్ సెంటర్ అడిషినల్ డైరెక్టర్ చింతమల్ల రమేష్, డీపీఎం అరుణ్ కుమార్, ఏపీఎం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి విగ్రహ కమిటీ సభ్యులు

**పెన్ పహాడ్ ఏప్రిల్ 14 (జనం సాక్షి) :**
భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి, అన్నారు మంగళవారం బి. ఆర్. అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విగ్రహ ప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులంతా అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి బి ఎస్ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాస్, మండల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు ఒగ్గు సోమన్న, టిఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి గూడపూరి ఉపేందర్ , కమిటీ సభ్యులు కత్తి రవీందర్, గద్దల వెంకటేశ్వర్లు, పెరమయ్య, ఒగ్గు ప్రవీణ్, చిన్న పంగి నాగరాజు, ఒగ్గు గోపి , ఆశా కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు నకెరకంటి కవిత, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండేటిగోపి గ్రామ ప్రజలు యువకులు ఆశా కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు...






## అంబేద్కర్ ఆశయాలే సమానత్వ సమాజానికి మార్గదర్శకం

### యాదగిరిగుట్ట డిపోలో ఘనంగా 135వ జయంతి వేడుకలు

**భువనగిరి, ఏప్రిల్ 14 (జనంసాక్షి)**
భారతరత్న డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా యాదగిరిగుట్ట డిపోలో ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిపో మేనేజర్‌తో పాటు ముఖ్య అతిథి గుడ్ల స్వామి మాట్లాడుతూ, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విద్య, సమానత్వం, హక్కుల సాధనలో జీవితాంతం పోరాడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు దేశానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిపోలో ఉద్యోగుల కోసం భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ప్రవీణ్, అసిస్టెంట్ ఇంజనీర్ హనుమా నాయక్, డిపో ాఅ ఉ ాు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎల్. నారాయణ, వై. స్వామి, నర్సింగ్ రావ్, లింగ స్వామి తదితరులు, డిపో సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేళ్లచెర్వు మండల కేంద్రం లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**మేళ్లచెరువు (జనంసాక్షి)**
మేళ్లచెరువు మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు నందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించిన కోదాడ, డి. ఎస్. పి. శ్రీనివాస రెడ్డి, ఈ సందర్బంగా డి. ఎస్. పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. సమానత్వం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ప్రతి భారతీయుడికి ఆదర్శం. ఆయన చూపించిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వాన్ని స్థాపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంతేకాకుండా, అంబేద్కర్ ఆలోచనలు యువతలో విస్తరించాలని, సమాజంలో వివక్షలు తొలగించేందుకు ఆయన సిద్ధాంతాలు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. భారత దేశంలో ప్రజలు అందరూ స్వేచ్ఛ, స్వతంత్రం గా కుల, మతాలకు అతీతంగా జీవించడానికి కారణం భారత రాజ్యాంగ నిర్మాత డా బి. ఆర్. అంబేద్కర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 99 రోజుల ప్రణాళిక లో భాగంగా పోలీస్ శాఖ 13,వ తేది నుండి 18 వ తేది వరకు రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్బంగా ప్రతి అంబేద్కర్ విగ్రహాలు దగ్గర ప్రజలు, ప్రజా ప్రతినిధులు తో కలిసి రోడ్డు భద్రతలు గురించి తెలియజేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై,పరమేష్, తహసీల్దార్ రాజేందరెడ్డి,సర్పంచ్ పద్మావతి శ్రీనివాసరెడ్డి, గ్రామ పంచాయతీ ఈ. ఓ. ఫరీద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాకునూరి భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవిందా రెడ్డి, సిపిఎం నాయకులు వట్టెపు, సైదులు, ఓబీసి, డిపార్ట్ మెంట్, నాయకులు రామ చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అరేగల సైదులు అంబేద్కర్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్



**చౌటుప్పల్ ఏప్రిల్ 14(జనంసాక్షి)** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని,ఆయన ఆశయసాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు.మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ, మల్లారెడ్డిగూడెం గ్రామాలలో అంబేద్కర్ 135వ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి అందరికి సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేడ్కర్ అని కీర్తించారు.మహిళల హక్కుల కోసం, వారి చదువు కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆయన చదువుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని,ఎన్నో కష్టాలు ఎదురైనా ఎంతో పట్టుదలగా చదువుకున్నారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. గుజ్జ గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరిస్తానని సర్పంచ్ పాలకవర్గానికి అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని తెలియజేశారు.గతంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు ఇరుగుదిండ్ల శ్రీనివాస్, భాస్కర్ సహకారం మరువలేనిది అని గ్రామస్తులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్ర కవితా సైదులు, ఉప సర్పంచ్ ఎలిజాల శ్రీను, ఎర్ర వెంకటేష్, యాదవ రెడ్డి, చాడా నరసింహ, పగిళ్ల శ్రీకాంత్, ఎర్ర శ్రీశైలం,ఎర్ర సాయికుమార్, ఎర్ర హరి, చాడ శ్రీను, నల్ల రామకృష్ణ, చాపల సందీప్, బర్ల రాజు, నాగేష్, దోటి రాములు, ఎర్ర అనిత, మౌనిక, హనుమాయమ్మ, సంతోష, గ్రామస్తులు ,యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.





## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్యాపేట(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ విద్యుత్ సర్కిల్ ఆఫీస్ వద్ద మంగళవారం ప్రపంచమేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ, సూర్యాపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా సెక్రటరీ బండారు ఆశయ్య, డివిజన్ సెక్రెటరీ గిరిబాబు మాట్లాడుతూ అట్టడుగు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్.తిరపయ్య, సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడి మల్లయ్య, కృష్ణ, లింగా,వీరయ్య, శ్రవణ్ కుమార్, నాగయ్య, మల్లాచారి, వెంకన్న, మధు, సురేందర్, ముస్తఫా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల స్ఫూర్తితో ఐక్యతను చాటుదాం

**జిల్లా కేంద్రంలో ఘనంగా భీమ్ యాత్ర**

**భీమ్ యాత్రలో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నాయకులు**



**భువనగిరి ప్రతినిధి, ఏప్రిల్ 14 (జనంసాక్షి):**మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్‌ల స్ఫూర్తితో అణగారిన వర్గాల ఐక్యతను చాటుదామని మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నాయకులు అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భీమ్ యాత్ర ప్రారంభం సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటిత పరచి విద్యా ఆవశ్యకతను తెలిపిన మహనీయుడు జ్యోతిరావు పూలే అయితే ఈ దేశానికి గొప్ప రాజ్యాం గాన్ని అందించి మనుషులందరూ సమానమే అని సమాన హక్కులు కల్పించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అలాగే హక్కులు అనేవి అడుక్కుంటే రావని పోరాడి సాధించుకోవాలని చెప్పిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.యాత్ర లో పాల్గొన్న బట్టు రాంచంద్రయ్య,నాగరం అంజయ్య , బర్రె జహంగీర్, దొనకొండ రాములు సురుపంగా శివలింగం,ఎండీ ఇలియస్, కర్తల శ్రీనివాస్ ,ఇటుకల దేవేందర్, కుతడి సురేష్, నాగరం శంకర్, కనుకుంట్ల రమేష్ కోటి, చింతల శివ ,వనం రాజు, కారుపటి రాజు,బర్రె నరేష్, కౌన్సిలర్స్, బొంతల నర్సింగ్ రావు, జాలిగం విగ్నేష్, బర్రె పూజిత,బట్టుపల్లి అనురాధ, బర్రె ప్రమీల, గాయపక శ్రవణ్,జాలిగం శివ,కాశపక మహేష్ ,ఆనంపట్ల కృష్ణ, దుబ్బ రామకృష్ణ మాదిగ సురేష్, వడ్డేపల్లి దాస్ ,హాస్టల్ విద్యార్థులు, జైభీం ఆటో యూనియన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుక





**చింతలపాలెం(జనంసాక్షి)**
మండల పరిధిలోని దొండపాడు గ్రామంలోఅంబేద్కర్ స్ఫూర్తి యూత్ సభ్యుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.దొండపాడు సెంటర్లో,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు స్ఫూర్తి యూత్ అధ్యక్షుడు నన్నెపంగు శేఖర్, ఉపాధ్యక్షుడు రేపాల బాబురావు ఆధ్వర్యంలో విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దొండపాడు గ్రామ సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య,ఉప సర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండా వీరారెడ్డి, గోపిరెడ్డి పుల్లారెడ్డి,వలపట్ల చిన్నబాయి ,గ్రామ కార్యదర్శి సైదులు వార్డు మెంబర్లు బత్తుల జోజప్ప,ఎస్ విజయ రాణి,తోట గోపాల్ రావు,నాగ శేఖర్ మరియు ఐఎన్టియుసి అధ్యక్షులు సిహెచ్ రవీందర్,మాజీ ఎంపీటీసీ నన్నెపొంగుసత్యం, సోషల్ మీడియా కన్వీనర్ దొంగల కార్తిక్ యాదవ్,గుజ్జుల యర్రారెడ్డి,చెన్నకేశి రామారావు,నన్నె పంగు సత్యం మరియు అంబేద్కర్ స్ఫూర్తి యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

**నూతనకల్ ఏప్రిల్ 14(జనంసాక్షి)**
మండల పరిధిలోని దిర్శనపల్లి ఎక్స్ రోడ్డులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సర్పంచ్ పాండవుల లింగయ్య చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారతరత్న అంబేద్కర్ దేశానికి చేసిన కృషి మరువలేనిది అని కుల మత అంటరానితనం అస్పృశ్యతను నిర్మూలించాలని ఎన్నో సామాజిక ఉద్యమాలు చేసి రాజ్యాంగ నిర్మించి దేశానికి జాతికి అంకితం ఇచ్చిన గొప్ప మహనీయుడని ఆయన అన్నారు ఈ చలివేంద్రాన్ని ప్రయాణికులందరూ వినియోగించుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శృతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## చలివేంద్రం ఏర్పాటు చేసిన సర్పంచ్

**వలిగొండ, ఏప్రిల్ 14 (జనంసాక్షి)**
మండలంలోని పులిగిల్ల గ్రామంలో సర్పంచ్ వేముల అనూష మల్లేష్ ఆధ్వర్యంలో వడ్ల మార్కెట్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రతను తగ్గించుకోవడానికి, ప్రజలకు తాగునీరు సులభంగా అందుబాటులో ఉండేలా ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు, కార్యదర్శి, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట తహసిల్దార్ కు ఆత్మీయ సన్మానం



**కనగల్లు ఏప్రిల్ 14 (జనంసాక్షి)**
సదాశివపేట తహసిల్దార్ గోలి హరిచంద్ర ప్రసాదుకు మంగళవారం ధర్వేశిపురం వద్ద ఆత్మీయ మిత్రులు సన్మానించారు. గోలి హరిచంద్ర ప్రసాద్ కనగల్ మండలంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా, పలు మండలాల్లో రెవెన్యూ శాఖలో పలు హోదాలో విధులను నిర్వహిస్తూ నిడమనూర్ మండల డిప్యూటీ తహసిల్దార్ ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న తరుణంలోని సదాశివపేట తహసిల్దారుగా పదోన్నతి పొందారు. మంగళవారం ఆయనకు ఆత్మీయ మిత్రులు అమ్మవారి సన్నిధిలో పూజలు చేసి ఆలయ అర్చకులచే గోత్ర నామార్చన గావించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల డిప్యూటీ తహసిల్దార్ విజయ్, డిటి దీపక్, నవీన్ రెడ్డి, సాయి రాజేష్, రాము, వినోద్ ప్రేమ్ సత్తిరెడ్డి కృష్ణ నితిన్ ఆత్మీయ సోదరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రపంచంలో అన్ని రాజ్యాంగాల సారాంశాన్ని క్రోడీకరించి భారత రాజ్యాంగాన్ని నిర్మించిన గొప్ప మహనీయుడు**

**నూతనకల్ ఏప్రిల్ 14(జనంసాక్షి)**
మండల వ్యాప్తంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి తెలిపారు వారు మాట్లాడుతూ అంబేద్కర్ జన్మించిన రోజులలో అంటరానితనం అస్పృశ్యత కుల మత భేదాలు పట్టింపులు అమలులో ఉండేవి పాఠశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితులు లేవు అంటరానివారని వెలివేశారు దానికి కలత చెందిన అంబేద్కర్ ఈ రుగ్మతలన్నిటికీ పరిష్కారం కావాలని చదువు ఒకటే పరిష్కారమని తెలుసుకొని గొప్పగా చదువుకొని అనేక సామాజిక ఉద్యమాలు చేసి స్వాతంత్రోద్యమంలో చురుగ్గా పాల్గొని భారతదేశంలో ఒక గొప్ప నాయకుడిగా ఎదిగారు మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం భారత రాజ్యాంగ డ్రాపింగ్ కమిటీ చైర్మన్ గా రెండు సంవత్సరముల 11 నెలల 18 రోజులలో రాజ్యాంగ ముసాయిదాని పూర్తిచేసి భారత జాతికి అంకితమిచ్చారని ఎంపీడీవో సునీత అన్నారు మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి మెయిన్ రోడ్డు మీద బి.ఆర్ అంబేద్కర్ జయంతిని అన్ని పార్టీల మండల నాయకులు ఘనంగా నిర్వహించారు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సర్పంచులు, అధికారులు, గ్రామాల పౌరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.